www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



బర్డ్ ఫ్లూ నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్

నెల్లూరు :జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి చెందకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో బర్డ్‌ఫ్లూ నివారణపై జిల్లా కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. పొదలకూరు మండలం చాటగుట్ల, కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బ గ్రామాల్లో ఇటీవల ఇన్ఫ్లూంజా వ్యాధి తో కోళ్లు పెద్ద ఎత్తున చనిపోవడంతో పశుసంవర్ధక శాఖ అధికారులు భోపాల్ లోని టెస్టింగ్ కేంద్రానికి పంపారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్మహేశ్వరుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా పరిషత్ సీఈవో కన్నమ నాయుడు, ఆర్డిఓ మాలోల, డిఎఫ్ఓ చంద్ర శేఖర్, డిఎంహెచ్వో డాక్టర్ పెంచలయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

వైసిపి జాగ్రత్తగా అడుగులు..!

-నేడు 'ఆదాల' ప్రచారం ప్రారంభం
-17 లేదా 18 'వేమిరెడ్డి' వైసిపికి రాజీనామా
-నేతలు, కార్యకర్తలను కాపాడే యత్నాల్లో వైసిపి నేతలు

వైసిపిలో రాజకీయ దుమారం సర్దుమణిగే పరిస్థితులు కనిపించడం లేదు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో చేరడం దాదాపు ఖరారైంది. ఈనెల 17 లేదా 18న వైసిపికి రాజీనామా చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో ప్రకటన చేసిన తరువాత నెల్లూరు రానున్నారు. జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంట ఎవరు నడుస్తారనే విషయంపై సర్వే జరుగుతున్నట్లు తెలుస్తోంది. జాబితా సిద్ధంగా చేస్తున్నారు. పార్టీ నుంచి నేతలు, కార్యకర్తలను వేమిరెడ్డి వెంట వెళ్లకుండా పార్టీ అధిష్టానం నష్టనివారణ చర్యలు చేపట్టారు. ఎక్కడికక్కడ నేతలు, కార్యకర్తలతో మాట్లాడి నివారించే పనిలో ఉన్నట్లు సమాచారం. వేమిరెడ్డి మెత్తపడ్డారని, పార్టీ మారరని వైసిపిలోకి కొందరు నేతలు ప్రచారం మొదలు పెట్టారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి నేటి నుంచి నగరంలో ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసిపిని వీడి, టిడిపిలో చేరడానికి సర్వం సిద్ధమైనట్లు సమాచారం. ఈనెల 17 లేదా 18న ఆయన వైసిపికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. అటు తరువాత నెల్లూరు రానున్నారు. జిల్లాలోని ఉదయగిరి, కావలి, కోవూరు, ఆత్మకూరు, నెల్లూరు, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, కందుకూరు, తదితర ప్రాంతాల్లో ఆయన వెంట ఎవరు వస్తారనే రికార్డు తీస్తున్నారు. విపిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతోపాటు, వ్యక్తి గత సాయం అందించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని అనేక మంది జెడ్‌పిటిసి, ఎంపిపి, సర్పంచ్‌లు, అనేక మందికి సహాయ సహకారాలందించారు. వీరిలో ఎవరు వేమిరెడ్డితోపాటు నడుస్తారోననే విషయాన్నీ తెలుసుకుంటున్నారు. ఆయన వైసిపికి రాజీనామా చేసి, జిల్లాకు వచ్చే సమయంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. టిడిపిలో చేరితే ఆపార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు, విపిఆర్ అభిమానులను ఆయనకు భరోసా ఇవ్వనున్నట్లు విశ్వసనీయ సమాచారం. వేమిరెడ్డి వెంట పార్టీ నేతలు, కార్యకర్తలను ఎవరినీ వెళ్లకుండా ఆపార్టీ అధిష్టానం ప్రయత్నాలు చేస్తుంది. ఎవరు వేమిరెడ్డి వెంట వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో గుర్తించి బుజ్జగింపులకు దిగారు. పార్టీ నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలుంటాయని భరోసా ఇస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నుంచి కొందరు వైసిపి నేతలు విపిఆర్ చల్లబడ్డారని, పార్టీని వీడడం లేదని ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఏమాత్రమూ నిజం లేదని కొందరు నేతలంటున్నారు. గురువారం కోవూరు నియోజకవర్గానికి చెందిన సూరా శ్రీనివాసులురెడ్డి దంపతులు చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయన నిన్నటి వరకు వైసిపిలో కొనసాగారు. వైసిపి జిల్లా నాయకత్వం ఆచీ తూచీ అడుగులేస్తుంది. విపిఆర్ వెళ్లినా పార్టీకి ఎలాంటి నష్టం లేదనేలా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి, రాజ్యసభ

నేటి నుంచి 'ఆదాల' ప్రచారం..!

ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నేటి నుంచి నెల్లూరునగరంలో ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. నిన్నటి వరకు పార్టీ మారుతున్నారని ప్రచారం జరిగిన నేపథ్యంలో తాను వైసిపిని వీడడం లేదని, నెల్లూరు రూరల్ నుంచే పోటీచేస్తానని చెప్పిన ఆయన నేడు ఉదయం 8 గంటలకు ఒకటో డివిజన్‌లో ఇంటింటికి తిరిగి ప్రచారం మొదలు పెడుతున్నారు. దప దపాలుగా నియోజకవర్గమంతా ప్రజల్లో తిరగాలని ఆదాల నిర్ణయం తీసుకున్నారు. తనపై వచ్చిన ప్రచారాన్ని తిప్పికొట్టడానికే ఆయన ప్రజల్లో తిరుగుతారని ఆయన అనుచరులంటున్నారు. నగరంలో మైపాడు రోడ్డు ప్రారంభం సందర్భంగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మేయర్, స్రవంతి, వైసిపి నగర ఇన్‌ఛార్జ్ సన్నపురెడ్డి పెంచలరెడ్డి తదితరులు పాల్గొని వైసిపి నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.

16న అంగళ్ల నిర్వహణకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండలోని మాల్యాద్రి లక్ష్మీనసింహస్వామి వారి దేవస్థానంపై ఉన్న వివిధ అంగళ్లనిర్వహణ, వాహనదారుల పార్కింగ్ నిర్వహణ వంటి అంశాలకు 01.04.2024 నుంచి 31.03.2025 కాలానికి రెండో పర్యాయం నేడు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు. 16న మధ్యాహ్నం గం.12.00 నుంచి దేవస్థానము కొండపైన గల కళ్యాణమండపంలో ఈ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజల ముంగిటకు పాలన

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ - వలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు :అవినీతి రహితంగా, ఎటువంటి వివక్షకు తావులేకుండా పారదర్శకంగా ప్రజల ముంగిటకే పాలన తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రజలకు సత్వర, మెరుగైన సేవలు అందించడంలో వాలంటీర్ల పనితీరు అభినందనీయమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లాలోని ఫిరంగపురం నుంచి సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వరుసగా 4వ ఏడాది వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ హరి నారాయణన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సేవలందిస్తున్న వాలంటీర్ల పనితీరు అభినందనీయమన్నారు. సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లను సత్కరించాలనే గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను గుర్తించి వారిని సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో సత్కరించనున్నట్లు చెప్పారు. జిల్లాలో 12517 మందికి సేవా మిత్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు, 225 మందికి సేవారత్న పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ 30 వేలు, 41 మందికి సేవా వజ్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ 45 వేల రూపాయలు నగదు బహుమతులు అందజేసి, ప్రశంసా పత్రం, శాలువా, మెడల్ తో సత్కరించనున్నట్లు వివరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు జడ్పీ చైర్ పర్సన్, మేయర్, కలెక్టర్ నగదు పురస్కారాలు అందజేసి, శాలువా, మెడల్, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. నగర మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, అడిషనల్ కమిషనర్ శర్మద ఉన్నారు.

వలంటీర్లను సత్కరిస్తున్న కలెక్టర్, జెడ్‌పి ఛైర్‌పర్సన్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరినారాయణన్ మాట్లాడుతూ నెల్లూరు అర్బన్, రూరల్ మండలాల్లో అర్హులైన జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చేందుకు జర్నలిస్టు కమిటీ సభ్యులతో కలిసి వారం రోజుల్లో అనువైన స్థలం గుర్తించాలని ఆర్‌డిఓ మలోలను ఆదేశించారు. నగరం మినహా కావలి, కందుకూరు,ఆత్మకూరు , నెల్లూరు డివిజన్లలో ఇళ్ల స్థలాల కోసం భూమి సిద్ధంగా ఉన్నందున ఉన్నందున అర్హులుగా గుర్తించిన వారి జాబితాను ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తీసుకుని స్థలాల పంపిణీకి చర్యలు చేపట్టాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఒ మలోల , కమిటీ సభ్యులు సిహెచ్ .మస్తాన్ రెడ్డి, వి. వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార శాఖ డిడి సదారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కాకాణి

సర్వేపల్లిలో 'సోమిరెడ్డి' డ్రామాలు : కాకాణి

ప్రజాశక్తి -పొదలకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సరికొత్త డ్రామాలకు తెర తీశారని , కొంత మందిని ప్రలోభపెట్టి కండువాలు కప్పుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. పొదలకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏదైనా పని మీద అటువైపు వచ్చిన వారికి, అలాగే ప్రలోభాలు పెట్టి టిడిపి కండువాలను కప్పుతున్నారన్నారు. వాళ్ళు మరుసటి రోజు తన దగ్గరకు వచ్చి తమను టిడిపి నాయకులు మోసం చేశారని చెబుతూ.. మళ్లీ వైసిపి కండువాలు వేసుకుం టున్నారని వివరించారు. సోమిరెడ్డికి సర్వేపల్లి లో పదివేల లోపు ఓట్లు వస్తాయని ప్రతి సర్వే చెప్పే పరిస్థితి ఉందన్నారు. జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, మండల వైకాపా నాయకులు పి. రమణారెడ్డి ,జి .గోపాల్ రెడ్డి, బి. సురేష్ కుమార్ రెడ్డి, వి శ్రీనివాసులు రెడ్డి ,మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎం. శేఖర్ ఉన్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఉలవపాడు : మండలంలోని చాగొల్లులో నూతనంగా నిర్మించిన పలు ప్రభుత్వ భవనాలను గురువారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని ప్రారం భించారు. గ్రామ సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, జగనన్న లేఔట్ లోని వాటర్ ట్యాంక్ ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తాసిల్దార్ కే. రవిబాబు, ఎంపీడీవో విజయ, వివో పిఆర్డి ఎల్. చెంచులక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదరభాష, ఏవో శ్రీనివాసులు, పి ఆర్ ఏ ఈ కోటేశ్వరరావు, ఆర్డబ్ల్యూసీ రసూల్ (సర్పంచి చంద్రశేఖర్ ఉన్నారు.

మాట్లాడుతున్న జివిబి కుమార్

కార్మిక ప్రదర్శనలను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజావక్తి -ఉలవపాడు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు దేశవ్యాప్తంగా జరిగే కార్మిక ప్రదర్శనలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు జివిబి కుమార్ పేర్కొన్నారు. ఉలవపాడు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తహశీల్దార్ ఆఫీస్ వద్ద జరిగే ప్రదర్శనలో స్కీమ్ వర్కర్లు, అంగన్‌వాడీలు, ఆశాలు, ,మధ్యాహ్నం భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు వ్యవసాయ కూలీలు విరవిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్.డి గౌస్ బాషా, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏలూరి. నాగార్జున, సిఐటియు వలేటివారిపాలెం మండల బాధ్యులు మిట్టనోసల సుభాను ఉన్నారు.

17,18 తేదీల్లో 'సింహపురి' బాలోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఈనెల 17,18 తేదీల్లో రెండు రోజుల పాటు దర్గామిట్ట లోనిశ్రీ కస్తూరిదేవి బాలికల హైస్కూల్లో 'సింహపురి బాలోత్సవం' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక అపోలో వైద్యశాల ప్రాంతంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకర్ల సమా వేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ బాలోత్సవాల్లో పట్టణం, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ ఉత్సవాలల్లో పాఠశాల విద్యార్థులకు కల్చరల్ ,అకాడమిక్ అంశాలలో పోటీలుం టాయ న్నారు. బాలోత్సవాల ఆహ్వాన సంఘం కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ మొదటి రోజు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొని ప్రారంభిస్తారన్నారు. కల్చరల్ ఈవెంట్స్ లో శాస్త్రీయ నత్యం, జానపద నత్య వెస్ట్రన్ డాన్స్ ,అలాగే పాటల పోటీలు ,విచిత్ర వేషాలు, ఏకపాత్రాభినయాలు ,అలాగే అకమిక్ అంశాలలో వ్యాసరచన, వక్తత్వం, చిత్రలేఖనం, పద్యం-భావం, తెలుగులో మాట్లాడటం, తెలుగు కథా రచన ,కవితా రచన తదితర అంశాలలో పోటీలు జరుగు తాయన్నారు. ఈ పోటీలకు హాజరైయ్యే 6,7 తరగతుల విద్యార్థిని విద్యార్థులను జూనియర్లుగా, 8,9 తరగతులకు చెందిన విద్యార్థులను సీనియర్స్‌గా గుర్తించి పోటీలు నిర్వహి స్తామన్నారు. ఈ పోటీల సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల కు మధ్యాహ్న భోజన వసతి, స్నాక్స్ సౌకర్యం కల్పిస్తా మన్నారు. రెండవ రోజు సాయంత్రం ఐదు గంటలకు విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుం దన్నారు. బాలోత్స వాలకు అన్ని పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులను తీసుకొచ్చి కళా నైపుణ్యతను వెలుగులోకి వచ్చే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, కషి చేయాలని కోరారు. బాలోత్సవ నిర్వహణ కమిటీ నాయకులు నెల్లూరు అర్బన్ ఎంఈఓ 2 ఎస్ డి హమీద్ , ఆర్ నగేష్, కె జయరామిరెడ్డి ,వి నరసింహారెడ్డి ,ఎస్ భోగేశ్వర రావు, ప్రజాశక్తి మేనేజర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

అర్హులందరికీ ఇళ్లు ఇస్తాం..

మాజీ మంత్రి నారాయణ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

రెండు నెలలు ఆగండి.. కూటమి ప్రభుత్వం వస్తుంది.. ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తానని, నెల్లూరు సిటీలో అసంపూర్తిగా ఉన్న పనులనన్నింటిని పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.నెల్లూరు నగరం 3వ డివిజన్ లో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ లోని అపార్ట్ మెంట్లలో పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన పార్టీలకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. తాను చేసిన అభివద్ధిని ప్రజలు తనకు గుర్తు చేస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి ,కాంటెస్ట్ అభ్యర్థి విజయమ్మ,3వ డివిజన్ ప్రెసిడెంట్ కోవి రమణయ్య,మాజీ కార్పొరేటర్ శైలజ, యూనిట్ ఇంఛార్జ్‌లు గోవర్ధన్,లక్ష్మీ, నాయకులు సుదీర్,వేంకట రమణయ్య, సుధాకర్ ఉన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పి నారాయణ

రమాదేవి ఇంటింటి ప్రచారం

కష్టాలు తెలుసుకున్న వ్యక్తి.. ప్రజల శ్రేయస్సు కోరి.. నిత్యం ప్రజల్లో ఉన్న నేత పొంగూరు నారాయణని ప్రభుత్వం రాగానే మీ కష్టాలన్నీ తీరుస్తారని ఆయన సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు.నెల్లూరు నగరం 40 వ డివిజన్ లోని మూలాపేట శివాలయం సెంటర్ నుంచి తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం గురువారం ఆమె నిర్వహించారు. 40వ డివిజన్ అధ్యక్షుడు గండవరం నాని,వైస్ ప్రెసెండెంట్ రాజేశ్వరి, జనరల్ సెక్రటరీ తుమ్మల కష్ణ,యూనిట్ ఇన్చార్ వేము అమ్మణ్ణి,బూత్ కన్వీనర్ గండవరం దీక్షిత్ బాబు, సురేష్ బాబు ఉన్నారు.

కాలువలో మృతదేహం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పొరుదల కాలువలో కుళ్ళిన పురుషుని మతదేహం కొట్టుకొచ్చింది. ఎస్ఐ జంపాని కుమార్ తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని నరుకూరు గ్రామంలో గల ఆర్యవైశ్య వద్ధాశ్రమంలో వున్న పొన్నూరు ప్రసాద్ (60) మృతదేమం చింతోపు ఆంజనేయపురం వద్ద జాఫర్ సాహెబ్ కాలువలో గురు వారం కొట్టుకొచ్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలికి చేరుకొని పోస్టు మార్టం కోసం మతదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.మృతదేమం నుంచి దుర్వాసన వస్తోంది. మృతుడు విజయవాడ ప్రాంతానికి చెందిన వాడని తెలిసింది. ప్రమాదామా ? ఆత్మహత్యా అనే వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

వైసిపి నేతల వేధింపులకు తట్టుకొని నిలబడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని కూటమి ప్రభుత్వం రాగానే జనసేన, టిడిపి కార్యకర్తల ఋణం తీర్చుకుంటానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరుకు చెందిన బాబు, సి. హెచ్, రమణయ్య, శ్రీనివాసులు, ముని కష్ణ వారి మిత్రబందం 29 డివిజన్ గాంధీనగర్ కు చెందిన కొంతమంది వైసిపి నేతలు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో గురువారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్.సి. సెల్ అధికార ప్రతినిధి మాతంగి కష్ణ, కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, పిగిలం నరేష్, బోనబోయిన శేషు యాదవ్, బ్రహ్మారెడ్డి, నగళ్ల రాము, షేక్ కరిముల్లా, గుంటగాని అశోక్, పిగిలం సుబ్బన్న, దూడల ప్రసాద్ రావు, షబ్బీర్, దొడ్డక రమేష్, జమునమ్మ, ఇంద్రసేనమ్మ, రేవతి ఉన్నారు.

రాధాకృష్ణ గౌడ్‌కు అభినందనలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడులుగా ముక్కు రాధాకష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోడూరు ధనేష్ నాయడు, కార్యదర్శిగా దామెర్ల శివప్రసాద్, సహాయ కార్యదర్శిగా గంజం పెంచెల ప్రసాద్, కోశాధికారిగా కోసురు వెంకట సుధీర్, కార్యవర్గ సభ్యులుగా. సిహెచ్ నరేష్ యాదవ్, తాళ్ల పెంచల్ కుమార్ గౌడ్ లతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ గౌడ్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

రాధాకృష్ణ గౌడ్

'కోటంరెడ్డి' కుటుంబ సభ్యుల ప్రచారం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతి అడుగు ప్రజల సంక్షేమం కోసమే ఉంటుందని ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు మెరుగైన సేవలందిస్తారని ఆయన సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, వారి కుమార్తెలు హైందవి, వైష్ణవి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 20వ డివిజన్, రామకృష్ణ నగర్, షార్ కాలనీ, బ్యాంకు కాలనీ, కావేరి అవెన్యూ, ఎర్రకోనేటి మిట్టలో గురువారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు

జెవివి ఆధ్వర్యంలో నృత్య పోటీలు

ప్రజాశక్తి-కావలి
కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 4వ రోజు గురువారం రెడ్ క్రాస్ భవనంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నత్య పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సీనియర్ విభాగం నుంచి 21 స్కూల్స్ జూనియర్ విభాగం నుంచి 20 స్కూల్స్ హాజరయ్యాయి. మొత్తం విద్యార్థిని విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్, సమాజంలో శాస్త్రీయ దక్పథంతో ఎలా మెలగాలో ఈ జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాలు దోహదపడతా యన్నారు. రేపు మధ్యాహ్నం రెండు గంటలకు సందేశాత్మక పాటల పోటీలు జరుపబడును అన్నిపాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పోటీల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులను కచ్చితంగా సమయానికి హాజరయ్యేటట్లు చూడాలని కోరారు. ఈరోజు జరిగిన సీనియర్ డ్యాన్స్ పోటీలలో ఎస్.ఉమా శర్మ, ఎస్ . లక్ష్మి, జూనియర్ డాన్స్ విభాగంలో చంద్రశేఖర్, శ్రీకర్, వెంకయ్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు. తోట. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు పాలిశెట్టి. జానకిరామ్, ఉపాధ్యక్షులు సిహెచ్. శారద, సంయుక్త కార్యదర్శులు ఖాదర్ బాషా, శ్రీకర్. వెంకయ్య, కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎస్. ప్రసాద్ రావు, జాన్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపకరణాలు అందజేస్తున్న దృశ్యం

ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి
పట్టణంలో శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. కావలి పట్టణం..పాతూరులో గల మున్సిపల్ హైస్కూల్లో గురువారం పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు.విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు,పెన్సిల్,షార్ప్ నర్స్,ఎరేజర్స్, స్కేల్స్, హాల్ టికెట్ పౌచ్ లు పిల్లలకు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ డి.ఇ సాయిరాం పాల్గొన్నారు.పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు మధు సూదన్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలోఅనూరాధ మాట్లాడారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో వారిని ఉత్సాహం పరుస్తూ నూతన పరిక్ష సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి మాట్లాడుతూ అమెరికా కి చెందిన ఉప్పలపాటి మహేష్ బాబు సహకారంతో పేద విద్యార్థులకు సహకారం అందించడం ఇది రెండవసారి అన్నారు. కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ పాముగోటి అనూరాధ, దయా లక్ష్మి, మస్తాన్ వలీ, రోశయ్య, తదితరులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ మల్లి

మత్తు పదార్థాలు అమ్మేవారిపై చర్యలు

ప్రజాశక్తి-కావలి
మత్తు పదార్థాలు అమ్మేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకో వాలని దళిత సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. గురువారం కావలి పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,ఆర్డీఒ వి. కే. శీనా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ మల్లి మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చైన్ లింక్ ప్రకారం కొందరు గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కాలేజీ ప్రాంతంలోను, రాత్రివేళ నిద్రానున్న ప్రాంతాలలో రైల్వేస్టేషన్‌లలో,స్టూడెంట్స్‌తిరిగే ప్రాంతాలలోను మత్తుపదార్ధాలను అనేక రూపాలలో అమ్ముతున్నారని తెలిపారు. యువత జీవితాలను సర్వనాశనం చేస్తున్నారని తెలియజేశారు. సెబ్ అధికారు లు, పోలీసులు నిఘా పెట్టి, ఎక్కడైనా మత్తుపదార్థాలను అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో బెల్టుషాపులు విచ్చల విడిగా ఉన్నయని వాటిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,తెలుగు దేశం పార్టీ అని చూడకుండా ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొన్ని గ్రామాలలో బెల్టుషాపులలో ఉన్న బాటిల్స్ పట్టుకొన్నా వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబితే వదిలి వేస్తున్నారని ఆరోపించారు. వదిలివేయడం వలనగ్రామాలలో కూడా మత్తు పదార్థాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. కొన్ని సంసారాలు నాశనం అవుతున్నాయని తెలిపారు.కార్యక్రమంలో చౌటూరి వెంకటరత్నం, జరుగుమల్లి విజయరత్నం, జనార్ధన్‌రావు, గోళ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జీవ వైవిధ్య సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి
ఫక్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జీవవైవిధ్యం సంరక్షణపై అవగాహన సదస్సు, పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జీవవైవిధ్యం సర్పంచులు సెక్రటరీలకు జీవ వైవిధ్యం, సంరక్షణపై ఫక్స్ సంస్థద్వారా లో పి వి రమణయ్య అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలలో జీవవైవిధ్య కమిటీలను ,నిర్వహించాలని ప్రతినెలా గ్రామాలలో బీఎంసీ కమిటీల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిపంచాయతీలలో కార్యాలయ బోర్డు ఏర్పాటు చేసి, ప్లకార్డులు, బీరువా ,పుస్తకాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఫక్స్ డైరెక్టర్ పివి రమణయ్య మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో జీవ వైవిధ్య రిజిస్టర్లు తయారు చేయాలని ,మండల కమిటీ ఏర్పాటు చేసి కమిటీల అకౌంట్ ఏర్పాటు చేయాలన్నారు.మండలంలోని నక్షత్ర రాశి వనం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలను ఛిద్రం చేసేటువంటి సీపీస్ విధానం 2004 నుంచి అమల్లోకి వచ్చి ఉద్యోగులు పాలిట శరా ఘాతం అయిందని నాయకులు తెలిపారు. గురు వారం మండలంలోని కరటంపాడు, ఆత్మకూరు ,మురగళ్ల, ఇతర పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ కూడా పోస్ట్ కార్డు క్యాంపియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు తమ నిర్ణయాన్ని తెలియజేశామన్నారు. దీనిని రద్దుచేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెస్తానని పాదయాత్ర సందర్భంగా అధికార పక్ష ముఖ్యమంత్రి హామీ ఇచ్చి దానిని రద్దు చేయకపోగా మరింత గా ఉద్యోగ ఉపాధ్యాయులనకు

పోస్ట్ కార్డు క్యాంపియన్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

నష్టం కలిగించే విధానాన్ని అమల్లోకి తెచ్చారని తెలిపారు. దీనిని ఏమాత్రమూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అంగీకరించక పోయినప్పటికీ అమల్లోకి తెచ్చింది. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఎవరైతే సిపిఎస్, జిపిఎస్ అనేటువంటి విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువస్తారో అటువంటి వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. రాబోయే ఎలక్షన్లలో అటువంటి వారికే మా ఓటు ప్రాధాన్యత ఉంటుందని నిర్ణయించా మన్నారు. ఆ మేరకు ఎవరైతే వారి మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని హామీ ఇస్తారో అటువంటి వారికి మా మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సభ్యులుగా తెలియజేస్తున్నా మన్నారు. మా కార్యకర్తలు మా నిర్ణయాన్ని తెలియజేస్తూ గురువారం మండలం లోని కరటంపాడు, ఆత్మకూరు ,మురగళ్ల, ఇతర పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ కూడా పోస్ట్ కార్డు క్యాంపియన్ ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు తమ నిర్ణయాన్ని తెలియజేశా మన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. గంగాధర్, మాజీ జిల్లా కార్యదర్శి బి.శివప్రసాదరావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. మోహన్ రావు, ఖాదర్ బాషా, ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ రావు, ఆ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

ప్రజాశక్తి-కావలి
కావలి నియోజకవర్గంలో కావ్య కృష్ణారెడ్డి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ మంత్రి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి పొంగూరు నారాయణలు పిలుపు నిచ్చారు.గురువారం నెల్లూరు లోని టీడీపీ కావలి మాజీ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు నివాసంలో కావలి నియోజకవర్గంలోని ముఖ్య నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.త్వరలో నిర్వహించనున్న సభలు, సమావేశాలకు సంబందించి వారు చర్చించారు...ఎలాంటి అశ్రద్ధ లేకుండా, ఏ చిన్న అవకాశాన్ని వదులు కోకుండా కార్యకర్తలు, నాయకులు శ్రమించి, కావలి నియోజకవర్గంలో కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు.పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, గ్రూపులు కూడా లేవని,


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఇక పై కలిసికట్టుగా పనిచేసి,కావలి లో కావ్య క్రిష్ణారెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, బీద గిరిధర్ రావు, కొండూరు పాలిశెట్టి, మాలేపాటి రవీంద్రనాయుడు, సుబ్బానాయుడు, మన్నవ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

యానాదులను మోసగించిన వైసిపి

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్
యానాదులకు ఎంఎల్సి, ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తామని మోసం చేసిన వైసిపికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి ఎస్‌టి యానాది కాలనీలో యానాదులతో ముఖాముఖిగా కలిశారు.ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం వారి బందం యానాదుల ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యానాదులకు రాజ్యాధికారం, ప్రత్యేక కార్పొరేషన్ ఆవశ్యకతను యానాదులకు వివరించారు. ఈ సందర్భంగా కెసి పెంచలయ్య మాట్లాడుతూ యానాదులతో ముఖాముఖి కార్యక్రమం ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 1500 యానాది కాలనీల్లో జరుగుతుందన్నారు. 4 లక్షల యానాది జనాభా,1.80 లక్షల ఓటర్లను ముఖాముఖి ద్వారా వారి సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో యానాదుల సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని వచ్చే ఎన్నికల్లో ఎవరికి మద్దతు తెలిపేది ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో యానాది సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ రాపూరి కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి మాలికల మురళి, మహిళ అధ్యక్షురాలు చంబేటి ఉష, రాధమ్మ, కొత్తపల్లి ఎస్‌టి కాలనీ వాసులు తలపల సుందరయ్య, తలపల ప్రకాశం, యువరాజు, తలపల జకరయ్య, కత్తి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

జగనన్నది జనరంజక పాలన

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆయా గ్రామాలను అభివృద్ధి చేస్తూ జనరంజక పాలన సాగిస్తున్నారని, మళ్లీ ఆ పాలన కొనసాగేలా ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేపట్టిన విజయాభవయాత్ర గురువారం చేజర్ల మండలం, ఆదూరుపల్లిలో నిర్వహించారు. ఆదూరుపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విజయాభవయాత్రలో సాగిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత జెడ్‌పిటిసి సభ్యుడు పీర్ల పార్థసారధి, వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామంలోని పోలేరమ్మ తల్లి ఆలయానికి నిర్మించిన ప్రహరీగోడను ఎమ్మెల్యే మేకపాటి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.8లక్షల ద్వారా నిర్మించిన సైడ్ కాలువలను ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభోత్సవం నిర్వహించారు. రూ.43.6 లక్షలతో నిర్మించిన నూతన చివాలయ భవన నిర్మాణాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.17.67 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మెనిఫెస్టోల చెప్పిన ప్రతీ హామీని నిలెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న నిలిచారన్నారు. ప్రజలందరికి ఎంతటి సంక్షేమాన్ని అందచేశారో, అంతే అభివద్ధిని చూపి రాష్ట్రాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు కషి చేశారని పేర్కొన్నారు.డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా ఒక్క ఆదురుపల్లి పంచాయతీకి రూ.16.19 కోట్ల నిధులు ముఖ్యమంత్రి అందచేశారన్నారు. సొంతింటి కలను నిజం చసేందుకు 65 మంది లబ్ధిదారులకు జగనన్న లేఅవుట్ లో ఇంటి స్థలాలు మంజూరు చేయించారని, సొంత స్థలం కలిగిన 6 మంది లబ్ధిదారులకు రూ.7.8 లక్షలు అందచేయడం జరిగిందన్నారు. విద్యాభివద్ధి కోసం 225 ట్యాబ్ లు ఆదురుపల్లిలోని విద్యార్థులకు అందచేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్థసారథి, జెసిఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వీర రాఘవరెడ్డి, ఆదురుపల్లి సర్పంచ్ చేవెళ్ల నారాయణమ్మ, మండల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, కొమ్మి సిద్ధుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి

అందరూ ఆహ్వానితులే..

ప్రజాశక్తి-ఉదయగిరి
రాష్ట్ర మాజీ మంత్రి కీర్తిశేషులు మేకపాటి గౌతంరెడ్డి 2వ వర్ధంతి ఈనెల 21న మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ ఆహ్వానితులని మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రజలు కోరారు.గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌతమ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సినీ గేయ కళాకారుల చేత భక్తి గీతాలు ఆలపిస్తారని మాడుగుల నాగశర్మ ప్రవచనాలు వడ్డీ మహేశ్వరి చేత భరతనాట్యం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు బహుమతులు ఇవ్వబడతాయని మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన పేద ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే లబ్ధి పొందాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు ఆయన్ను ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యాయని త్వరలో పెద్దిరెడ్డిపల్లి జలాశయానికి నీరు వస్తే ఈ ప్రాంతం సుభిక్షింగా ఉంటుందన్నారు. వ్యవసాయ కళాశాలను త్వరలో యూనివర్సిటీ అయ్యే అవకాశం ఉందన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న నర్సరీ ని హైవే రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, జెడ్‌పి కో ఆప్షన్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్, కళాశాల డిన్ డాక్టర్ టీవీ గోపికష్ణ, సచివాలయ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, రోహిత్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు రోహిత్ రెడ్డి, షేక్ గాజుల షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

నేడు భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెలో భాగంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆత్మకూరు ఆర్టీసీ వద్ద నుండి ప్రదర్శన బయలుదేరి మున్సిపల్ బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని , ఆత్మకూరు సిఐటియు మండల శాఖ, రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఈ నిరసన ప్రదర్శన ముఖ్య ఉద్దేశం కేంద్రంలో మోడీ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం నుండి రైతులను, బయటకు నెట్టివేసి దాన్ని కార్పొరేట్లకు దారా దత్తం చేసేందుకు కార్మికుల ఉద్యోగుల శ్రమను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టపెట్టేందుకు చట్టం చేసింది. బిజెపి చేస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక చర్యలు నివసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిమాండ్లు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి. అన్ని పంటలకు స్వామినాథన్ సిఫార్సుల మేరకు కనీస మద్దతు ధర నిర్ణయించి ధరలు అమలు అయ్యేటట్లు పార్లమెంట్లో చట్టం చేయాలన్నారు. రైతుల రుణాలు రద్దు చేయాలి. కేంద్రం ప్రవేశపెట్టిన 2022 విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలి. వ్యవసాయ పంపుసెట్లకు, గహాలుకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ వెంటనే ఆపాలి. ఆహార భద్రత చట్టం వెంటనే అమలు చేయాలి. సాగు చేస్తున్న వాస్తవ కౌలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి . బీమా సౌకర్యం రుణ సౌకర్యం కల్పించాలి. ఉపాధి హామీ చట్టం ప్రకారం అమలు చేయాలి. ఇలాంటి డిమాండ్లతో ఈ కార్యక్రమంలో చేపడుతుందన్నారు. రైతులు కార్మికులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు సిఐటియు మండల శాఖ, కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు

నీటిని విడుదల చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట
సోమశిల నీటిని వారాబందీగా విడుదల చేసి బోగోలు మండలంలోని రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. మండలంలోని రైతుల నీటి విడుదల పై బోగోలులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాభావం తక్కువగా ఉండటంతో రైతులు చెరువులపై ఆధారపడి నాట్లు వేశారన్నారు. కావలి కాలువ డిఎం ఛానల్ ద్వారా నీరు వస్తాయని ఆశపడ్డారని, నెల్లూరులో జరిగిన మొదటి దశ సమావేశం నిర్వహించారు. సమావేశంలో లక్షల పైన ఉన్న అల్లూరు డెల్టా ప్రాంతానికి మాత్రమే నీటిని విడుదల చేస్తామని కలెక్టర్ అనడంతో నాలుగు పక్కల నుంచి ఒత్తిళ్ళు రావడంతో జిల్లా అధికార యంత్రాంగం నీటిని సమానంగా విడుదల చేసేందుకు సిద్ధపడిందన్నారు. సోమశిల డ్యామ్ లో ఉన్న నీటిని వారాబందీగా విడుదల చేస్తే కావలి కాలువ ,ఉత్తర, దక్షిణ కాలువలకు సమానంగా నీటిని విడుదల చేయవచ్చునని తెలిపారు. అలా విడుదల చేయడం ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీటిని అందించవచ్చునని తెలిపారు. మండలంలో నెల నుంచి రెండు నెలల పంటలు సిద్ధంగా ఉన్నాయన్నారు. అధికారులు నీటి విడుదల విషయంలో జాప్యం చేయకుండా నీటిని అందించగలిగితే రైతులు నష్టపోరని తెలిపారు. నీటి విడుదల విషయమై కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కలిసి మాట్లాడమని ఆయన స్పందించి అధికారులపై ఒత్తిడి తీసుకొస్తే వెంటనే నీటిని విడుదల చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల వ్యవసాయ సంఘం కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బొల్లినేని వెంకట రామారావు

యువత భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తా

ప్రజాశక్తి-కలిగిరి
యువత భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తానని మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ప్రజాదీవెన యాత్ర ప్రారంభించారు. కొలత కలిగిరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పాతుర వాసుల ఆప్యాయతలు నడుమ యాత్ర సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన కార్యకర్తలు చూపుతున్న అభిమానం మరువలేనన్నారు. టిడిపి హయాంలో కలిగిరిలో సిసి రోడ్లు వేసి ఎంతో అభివద్ధి చేశామన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే యువత భవిష్యత్తే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని సాధిస్తానన్నారు. గతంలోనే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రానికి ప్రతిపాదనలకు పంపాను అన్నారు. నియోజకవర్గాన్ని టిడిపి హయాంలో 3600 కోట్ల రూపాయలతో అభివద్ధి చేశానన్నారు కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి బొల్లినేని రామారావు, క్లస్టర్ ఇన్చార్జిలు చంద్రమౌళి, మాధవ, నిసంకర సురేష్, మాల్యాద్రి, పివి సుబ్బారావు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన చల్లా స్రవంతికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి
ఎస్.ఐ.గా ఎంపికైన చల్లా స్రవంతి యువతకు స్ఫూర్తిదాయకమని లోక్ ఆదాలత్ సభ్యులు ఎం. మాలకొండా రెడ్డి అభినందనలు తెలిపారు . పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన చల్లా స్రవంతి ఎస్.ఐ పరీక్షల్లో పాసై ట్రైనింగ్ కు వెళు న్న సందర్భంగా గురువారం "అంబేద్కర్ బుద్ధ విహార్"లో అభినందన సభను ఘనంగా నిర్వహించారు.

యార్డును పరిశీలిస్తున్న దృశ్యం

డంపింగ్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో చెత్తను సేకరించి తరలించే డంపింగ్ యార్డును గురువారం మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల పరిధిలో పారిశుధ్య కార్మికులు సేకరించే చెత్తను వాహనాల ద్వారా ఇక్కడకు తరలిస్తున్నారని తెలిపారు. ప్రతి నిత్యం డంపింగ్ యార్డులో తడి, పొడిచెత్తను వేరు చేయాలని, ప్రమాదకర వ్యర్థాలను దూరంగా ఉంచేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ ఏఈ ప్రసాద్, ఆర్ఐ ఖాసీం, సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయుడి మృతికి నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి
విశ్రాంత ఉపాధ్యాయుడి మృతికి నియోజవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. గురువారం స్థానిక దేవలాలగడ్డ ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు హుస్సేన్ అనారోగ్యంతో గురువారం మతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హుస్సేన్ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళు లు అర్పించారు. హుస్సేన్ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, వాక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎజ్దానీ, టింకర్ బాబు, వైసిపి నాయకులున్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

బీసీ కాలనీలో మేకపాటి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి
2024 సాధారణ ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక బీసీ కాలనీలోని పలు వీధుల్లో ఆయన గడప గడకు విస్తతంగా పర్యటించారు. అనంతరం ప్రతి వీధులో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ సంబంధిత అధికారులతో సమస్యలను పరిష్కరించా లంటూ ఆదేశించి ప్రతి సమస్య కు పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, గాజుల తాజుద్దీన్, అక్కి భాస్కర్ రెడ్డి, షర్ఫుద్దీన్, దస్తగిరి, అహ్మద్, అశోక్, కృష్ణారెడ్డి, ప్రసాద్, ఎజ్దానీ, పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం ప్రారంభమ య్యాయి. వేద పండితుల నడుమ శాస్త్ర తత్వంగా పూజలు ప్రారంభమ య్యాయి. దంపతులుగా పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెండ్యాల సూర్య నారాయణ, అమ్మాజీ దంపతులు ఈ కార్యక్ర మాన్ని ఐదు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సర్టిఫికేట్ పోయినది
నరాల ధీరజ్ కుమార్, తండ్రి ఎస్.సి.చెన్నారెడ్డి, నా 10వ తరగతి ఒరిజినల్ మార్క్‌లిస్టు H.T.No. 0387435 రు మరియు ఇంటర్ మార్క్‌లిస్టు తే03-02-2024దిన నెల్లూరు, భక్తవత్సలనగర్ లోని జెరాక్స్‌షాపుకు వెళుతుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైనా సదరు ఒరిజినల్ మార్క్‌లిస్ట్ దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇవ్వగలరు.
నరాల ధీరజ్ కుమార్, తండ్రి ఎస్.సి.చెన్నా రెడ్డి, డోర్ నెం.26-13-467, బాలాజీ కార్‌వాష్ వీధి, శేషయ్య టవర్స్, బి.వి.నగర్, ఎ.కె.నగర్ పోస్ట్, నెల్లూరు నగరం-524004, సెల్: 85229 75077

మాట్లాడుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి

మేనిఫెస్టోలో పెట్టించేందుకు కృషి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్నాని వాటి పరిష్కారం మార్గం చూపేందుకు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తో మాట్లాడి మేనిఫెస్టోలో పెట్టించేందుకు కృషి చేస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లతో ఆత్మీయ సమావేశం గురువారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమాయక ప్రజలను మోసం చేస్తుందని ఒక చేత్తో 10 రూపాయలు ఇచ్చి, మరో చేత్తో 100 రూపాయలు లాక్కుంటున్నా రన్నారు.ఆటో డ్రైవర్లకు రూపొందించిన మేనిఫెస్టో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పూర్తిగా అమలయ్యే బాధ్యత కూడా నేనే తీసుకుంటానని వారికి భరోసా కల్పించారు.

'ఆరోగ్య శ్రీ'కి అనారోగ్యం : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు :వైసిపి ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీగా మారిపోయిందని టిడిపి వైద్యవిభాగం, పార్లమెంట్ అధికార ప్రతినిధి డాక్టరు. షేక్ సిరాజ్ ఒక ప్రకటనలో విమర్శించారు. గురువారం ఈ మేరకు ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సరైన వైద్యానికి దిక్కులేని పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ రెడ్డి ఆర్భాటంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కేవలం పబ్లిసిటీ స్టంట్ గానే మిగిలిపోయిందన్నారు. ఈ విధంగా ఆరోగ్యశ్రీని కోమాలోకి - ఫ్యామిలీ డాక్టర్ పత్తా లేకుండా పోయిం దన్నారు.

జనసేన, టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

రానున్న ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్లు దక్కవని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు తెలిపారు. గురువారం నగరంలోని 8వ డివిజన్ అరుంధతీయపాళెం, కుసుమ హరిజనవాడ ప్రాంతాల్లో జనం కోసం జనసేన, బాబు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన డివిజన్ ఇన్‌చార్జి తేలేపాటి వినయ్‌కుమార్ , టిడిపి డివిజన్ ఇన్‌చార్జి బిసి బాబు, శేఖర్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి కంతర్, డివిజన్ ఇన్‌చార్జులు అజయ్‌బాబు, శ్రీకాంత్, సుల్తాన్ బాషా , కార్తీక్ , కొంజి మణికంఠ , షాకీర్ , లాలూ ఉన్నారు.

జనసేనలో చేరిన యువకులు

జనసేనలో చేరికలు

నెల్లూరు రూరల్ యువజన సైనికుడు ప్రసన్న ఆధ్వర్యంలో గురువారం దాదాపుగా 20 మంది యువకులు జనసేన లో చేరారు. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రసన్న,సిద్దు,రాజేష్, దిలీప్,లోకేష్,దినేష్, అనుదీప్,ప్రేమ్, కిషోర్ ఉన్నారు.

సుఖ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :హెచ్ఐవి, సుఖవ్యాధుల నివారణపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించే కళాజాత బృందాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య జెండా ఊపి ప్రారంభించారు. గురు వారం డిఎంఅండ్‌హెచ్ఒ కార్యాలయం ఆవరణంలో శ్యామల, శ్రీనివాస కళాజాత బృందాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నేటి నుంచి ఈ నెల 22వ తేదీ వరకు ప్రభుత్వం జిల్లాలో నిర్దేశించిన ప్రాంతాల్లో పర్యటిస్తుం దన్నారు. హెచ్ఐవి, సుఖవ్యాధుల వల్ల కలిగే అనర్థాలను వివరించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. అనంతరం డిఎల్ఎటిఒ డాక్టరు ఎస్‌కె ఖాదర్‌వలి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధుల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి వివరిస్తారన్నారు. డిమో బి.శ్రీనివాసరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది కె.శివ, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

జాతాను ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

రాజకీయ నాయకులకు ఓటర్లు ఝలక్..

రోజుల వ్యవధిలో పార్టీలు మారిన వైనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మొన్న తెలుగుదేశం..నిన్న వైసిపి.. కండువాలు క ప్పుకొని నాయకులే కాదు పా ర్టీలు మార్చేది తమకు చేతనౌ తుంది అంటూ అటు మాజీ మంత్రికి, ఇటు మంత్రికి ఝలక్ ఇచ్చారు కొందరు ఓటర్లు. ఈ ఉదంతం తోటపల్లిగూడూరు మండలంలో చోటు చేసుకొంది. రోజుల వ్యవధిలోనే కండువా లు మార్చి రాజకీయ నాయకు లకు ఝలక్ ఇచ్చిన ఓటర్ల ఉదంతం ఇదీ.. మండలంలోని పేడూరు గ్రామానికి చెందిన కొం త మంది 13న తెలుగుదే శం..14వైఎస్సార్ కాంగ్రెస్ కండువాలు కప్పుకుని అటు మాజీ మంత్రి, ఇటు మంత్రికి ఝలక్ ఇచ్చారు కొందరు ఓటర్లు. మండలంలోని పేడూ రు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఇటీవల "బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన కొంత మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ మే రకు వారికి మాజీ మంత్రి సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కం డువాలు కప్పి పార్టీలో చేర్చు కున్నారు. టీడీ పీ తీర్థం పుచ్చుకొన్న వారి ఫో టోలతో ఎంతో ఆర్భాటంగా ఫ్లె క్సీలు ఏర్పాటు చేశారు. అంతవరకూ బాగానే వుంది. పేడూ రులో టిడిపి బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగిన రెండు రోజుల తర్వాత ఇదే గ్రామంలో వైసిపి సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వ హించింది. బాబు ష్యూరిటీ కార్యక్రమంలో టిడిపిలో చేరిన వారే వైసిపి "సిద్ధం" కార్యక్రమంలో వైసిపిలో చేరినట్లు ప్రకటించడం

దోమల నివారణకు చర్యలు చేపట్టరూ..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ప్రాంతాలవాసులు కోరుతున్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రైను కాలువల్లో దోమల నివారణా చర్యలు చేపట్టాలి. కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలి. ఫాగింగ్ చర్యలు చేపట్టాలి. సంబంధిత అధి కారులు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

19 నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-బిట్రగుంట

.బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ శీనా నాయక్ మాట్లాడుతూ మార్చి 19 నుంచి 25వ తేదీ వరకు జరగబోవు కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో తెప్పోత్సవ, కళ్యాణం, రథోత్సవ కార్యక్రమాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు చూడాలన్నారు. భక్తులకు తాగునీటి ,పారిశుద్ధ్యత ,ఎలక్ట్రిసిటీ ,ఆరోగ్య శాఖ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల వారు సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఆలయ కార్యదర్శి రాధాకష్ణ, స్థానిక నాయకులు కర్తమ్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ గోపాల్, ట్రస్ట్ సభ్యులు ఒట్టూరు మాల్యాద్రి ,మాజీ సర్పంచ్ మాలాద్రి, ఆలయ సిబ్బంది చంద్రమౌళి, ప్రభాకర్ ,అన్ని శాఖల అధికారులు గ్రామస్తులు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న దృశ్యం

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్. సుభాని ఇటీవల మతి చెందాడు. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించిన పామూరు మానవత సభ్యులు దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించారు. వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 27,500 రూపాయల నగదును వారికి అందించారు. ఈ సందర్భంగా సమస్త అధ్యక్షులు పోలక తిరుపతిరెడ్డి, కన్వీనర్ వెంకట్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా ఇబ్బందుల్లో ఉండి ఆపదలో ఉన్న వారికి మా సంస్థ తరఫున చేయూత అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాషా, మొహిద్దీన్, డైరెక్టర్ కాకు. నాగేశ్వరరావు, మితికెల నారాయణ, షేక్ హుస్సేన్ షేక్. షాంధు బాషా, మున్నెల్లి. తిరుపతిరెడ్డి, వై .వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి అభినందనలు

ప్రజాశక్తి-కొండవలూరు

మండలంలోని గండవరం జెడ్‌పి హైస్కూల్లో హిందీ పండిట్ జి నాగభూషణం రీతిలో ధింసా నత్య ప్రదర్శనతో పాఠ్యాంశ బోధన చేశారు. ఏడో తరగతి హిందీ పాఠ్యపుస్తకంలో విశాఖపట్నం జిల్లా అరకు ప్రజల సాంస్కతిక సాంప్రదాయాలపై పాఠ్యాంశం ఉంది. ఈ పాఠ్యాంశ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా విద్యార్థులకు అరకు ప్రజల సంప్రదాయ నత్యమైన ధింసా పై శిక్షణ ఇచ్చి వారి నత్యం ప్రదర్శన ద్వారా గురువారం పాఠ్యాంశ బోధన చేశారు. కేవలం వినడం కంటే చూస్తూ వినడం (నత్య శ్రవణం) ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమవ్వడంతో పాటు ఎక్కువ కాలం గుర్తుండి పోతుందన్న ఉద్దేశంతోనే వినూత్న బోధన చేసి ఉపాధ్యాయుని పాఠశాలకు హెచ్ఎం జి శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులలో విద్య ప్రమాణాల పెంపునకు తపనపడే ఉపాధ్యాయులకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని ఈ సందర్భంగా హెచ్ఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కట్ట సురేష్, శ్యామ్, మల్లికార్జున రావు, శివ నాగబాబు, సుహాసిని. హసీనా పాల్గొన్నారు.